

ANDHRAJYOTHY

హనుమకొండ

HANUMAKONDA

సోమవారం 15 డిసెంబరు 2025




# విద్య విద్యార్థుల జీవితాన్ని మలిచే ఆయుధం

## వరంగల్ ఎంపీ కడియం కావ్య

ధర్మసాగర్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్య విద్యార్థుల జీవితాన్ని మలిచే ఆయుధమని, క్రమశిక్షణ, కఠిన శ్రమ ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్తే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని ఎంపీ కడియం కావ్య అన్నారు. ఆదివారం ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో రెండో రోజు నిర్వహించి వార్షికోత్సవ కార్యక్రమానికి ఎంపీతో పాటు నిట్ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాదర్ సుబుద్ధి విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రతిభ వెలికి తీయడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర కీలకం అన్నారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లో ఉందని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ప్రతీ విద్యార్థి తనలోని ప్రతిభను గుర్తించి భయపడకుండా ముందుకు సాగాలన్నారు. చదువుతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ టెక్నాలజీలపై అవగాహన పెంపొందించుకోవాలని విద్యార్థులకు ఎంపీ సూచించారు. వైఫల్యాలకు భయపడకుండా అవే విజయానికి మెట్లుగా మలుచుకుని ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా ఇంటర్ పరీక్షల్లో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు ఎంపీ జ్ఞాపికలతో పాటు సర్టిఫికెట్స్ అందజేశారు. నిట్ డైరెక్టర్ బిద్యాదర్ సుబుద్ధి మాట్లాడుతూ.. మార్కులు మాత్రమే మన సామర్థ్యాన్ని నిర్ణయించలేవని, మన ఆలోనా విధానం మాత్రమే మన వ్యక్తిత్వాన్ని తెలియ చేస్తుందన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కీలక పాత్రను పోషిస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రెసిడెంట్ రాజిరెడ్డి, పాఠశాల చైర్మన్ రవికిరణ్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ రాకేశ్‌రెడ్డి ప్రిన్సిపాల్ ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేస్తున్న ఎంపీ కావ్య

# విద్యార్థులే దేశ భవిష్యత్‌కు పునాదులు

ధర్మసాగర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): దేశ భవిషత్ విద్యార్థులపై ఆధారపడి ఉందని నిట్ రిజిస్ట్రార్ సునీల్ కుమార్ మెహత అన్నారు. శనివారం ధర్మసాగర్ మండలం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్వహించిన 12వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి విద్యార్థులే రేపటి నాయకులు, శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, వైద్యులై దేశాన్ని ముంఆదుకు నడిపించే పౌరులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు. విద్యతో వారు జ్ఞానం, ,నైతిక విలువులు క్రమ శిక్షణ బాధ్యతను నేర్చు కుంటారని అన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులలో సృజనాత్మక శక్తిని వెలికి తీయాలన్నారు. ప్రతి విద్యార్థిలో ఏదో ఒక నైపుణ్యం దాగి ఉందని, దాన్ని గుర్తించి ఆ రంగంలో రాణించేలాగా విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందన్నారు. విద్యార్థుల అభ్యాసం దేశ భవిషత్‌ను నిర్దేశిస్తుందని చెప్పారు. ఒక దేశం విద్యార్థులను సంపూర్ణస్థాయిలో, విద్యా బోధన సృజనాత్మకతతో, నైతికతో తీర్చి దిద్దితే ఆ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తుందని, విద్యార్థులు సక్రమంగా చదివి తమ ప్రతిభను దేశ సేవకు



మాట్లాడుతున్న నిట్ రిజిస్ట్రార్ సునీల్ కుమార్ మెహత

అంకితంచేస్తే అప్పుడే ఆ దేశం ఆర్థికంగా సాంస్కృతికంగా, శాస్త్రీయంగా శక్తివంతంగా మారుతుందని అన్నారు. ఆనంతరం ఆసిస్టేట్ రిజిస్ట్రార్ ఆదేశ్‌శ్రీ వాస్తవ మాట్లాడుతూ సృజన్మాకత అనే విద్యార్థుల ఆలోచనలను ప్రేరేపించి సమస్యలను సమర్థవతంగా పరిష్కరించే సామర్థ్యాన్ని పెంచే ప్రధాన శక్తి అని తెలిపారు. ప్రతి విద్యార్శికి ప్రత్యేక దృష్టి ఆలోచన శక్తి ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రవికిరణ్ రెడ్డి ,ప్రిన్సిపాల్ ఇన్నారెడ్డి, పాఠశాల పెసిడెంట్ రాజిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాకేశ్ రెడ్డి పాల్గొన్నారు..